www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక - 98 శుక్రవారం14 జూన్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

గొర్రెల కుంభకోణంపై ఈడీ కేసు

ఏసీబీ కేసు ఆధారంగా దర్యాప్తును ప్రారంభించిన ఈడీ

గొర్రెల పంపిణీలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని పేర్కొన్న ఏసీబీ

ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు ఈడీ లేఖ

2లో.

గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంపై ఈడీ కేసు నమోదు చేసింది. ఏసీబీ కేసు ఆధారంగా ఈడీ దర్యాప్తును ప్రారంభించింది. మనీలాండరింగ్ చట్టం కింద ఈడీ... ఈసీఐఆర్ నమోదు చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని ఏసీబీ పేర్కొంది. కేసులో పదిమంది నిందితులను ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ కుంభకోణానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవ్వాలని రాష్ట్ర అధికారులకు ఈడీ డైరెక్టరేట్ లేఖ రాసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద దీనిపై విచారణ చేపట్టనున్నామని రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్‌కు హైదరాబాద్‌లోని ఈడీ జోనల్ కార్యాలయం సంయుక్త సంచాలకుడు లేఖ రాశారు. ఈ పథకానికి సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు.

తెలంగాణలో మహిళా శక్తి క్యాంటీన్ లు

: సీఎస్ శాంతికుమారి

రెండేళ్లలో 150 మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడి

కలెక్టరేట్లు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు

బెంగాల్‌లో దీదీ కా రసోయి, కేరళలో అన్నక్యాంటిన్లపై అధ్యయనం చేసినట్లు వెల్లడి

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి: అన్న క్యాంటీన్ల తరహాలో తెలంగాణలో 'మహిళా శక్తి క్యాంటీన్ సర్వీసులు' ఏర్పాటు చేస్తామని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్'ల ఏర్పాటుపై ఈరోజు సచివాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.రెండేళ్లలో 150 మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటును లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. కలెక్టరేట్లు, బస్టాండ్లు, పారిశ్రామిక, పర్యాటక ప్రాంతాల్లో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేస్తామన్నారు. క్యాంటీన్ల నిర్వహణపై గ్రామైక్య సంఘాలకు శిక్షణ ఇస్తామన్నారు. ఈ క్యాంటీన్ల కోసం బెంగాల్‌లో దీదీ కా రసోయ్, కేరళలో అన్న క్యాంటీన్లపై అధ్యయనం చేసినట్లు చెప్పారు. మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఈ క్యాంటీన్‌ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సిందిగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమిషనర్‌ను సీఎస్ ఆదేశించారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జపాన్ రాయబారి భేటీ

ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన సుజుకి హిరోషి

తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై ఇద్దరిమధ్య చర్చ

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జపాన్ రాయబారి సుజుకి హిరోషి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వ ప్రాధాన్యతారంగాలు, ఉపాధి కల్పన తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఇందుకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

మిగతా 2లో.

యడియూరప్పకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి: కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత యడియూరప్పకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ అయింది. ఫోక్సో కేసులో ఆయనకు బెంగళూరు స్పెషల్ కోర్టు ఈ వారెంట్‌ను జారీ చేసింది. దర్యాప్తు సంస్థ ఆయనను అరెస్ట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 17 ఏళ్ల బాలికపై లైంగిక దాడి కేసులో యడియూరప్పపై కేసు నమోదయింది. ఈ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని సీఐడీ... మాజీ ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చింది. రేపు విచారణకు హాజరవుతానని ఆయన దర్యాప్తు సంస్థకు సమాధానం ఇచ్చారు.

నీట్ గ్రేస్ మార్కుల తొలగింపు..

ఆ విద్యార్థులకు మళ్లీ పరీక్ష సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్షపై ఆరోపణల విచారణకు కమిటీ ఏర్పాటు

జూన్ 13, ప్రజావినికిడి: దేశవ్యాప్తంగా ఉన్న వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఇటీవల నిర్వహించిన జాతీయ అర్హత, ప్రవేశ పరీక్ష (నీట్) వివాదంపై సుప్రీంకోర్టులో ట్విస్ట్ చోటుచేసుకుంది. ఈ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. విచారణ కమిటీ సూచనల మేరకు 1563 మంది విద్యార్థులకు కలిపిన గ్రేస్ మార్కులు తొలగిస్తామని సుప్రీంకోర్టుకు తెలియజేసింది. అదేవిధంగా, పరీక్ష సందర్భంగా విలువైన సమయం కోల్పోయిన విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించింది. జూన్ 23న ఈ 1563 మంది విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి జూన్ 30 లోగా ఫలితాలు ప్రకటిస్తామని చెప్పింది. ఈ నిర్ణయంతో నీట్ రాసిన విద్యార్థులు అందరికీ న్యాయం జరుగుతుందని పేర్కొంది. ఒకవేళ తిరిగి పరీక్ష రాసేందుకు నిరాకరించిన వారికి గత పరీక్షలో వచ్చిన మార్కులనే (గ్రేస్ మార్కులు కాకుండా) పరిగణనలోకి తీసుకుని తిరిగి ర్యాంకులు కేటాయిస్తామని తెలిపింది.

Live Law.in
NEET

ఏంటీ వివాదం..

నీట్ పరీక్ష నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం వల్ల 1563 మంది విద్యార్థులు విలువైన సమయం కోల్పోయారు. ఎన్ సీఈఆర్ టీ పాఠ్యపుస్తకాలలో మార్పులు, పరీక్ష కేంద్రాల వద్ద టైం వృథా అయింది. దీనిపై బాధిత విద్యార్థులు ఆందోళన చేయడంతో వారికి గ్రేస్ మార్కులు కలిపారు. ఫలితం మాత్రం విపరీతంగా వచ్చింది. గ్రేస్ మార్కులు కలపడంతో 67 మందికి 720 మార్కులకు 720 మార్కులు వచ్చాయి. హరియాణాలోని ఓ పరీక్ష కేంద్రంలో నీట్ రాసిన అభ్యర్థులు ఆరుగురికి ఫుల్ మార్కులు వచ్చాయి.దీంతో దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమయ్యాయి. పరీక్ష పత్రం లీక్ అయిందనే వదంతులు వ్యాప్తి చెందాయి. ఈ పరిణామాలతో పలువురు అభ్యర్థులు, తల్లిదండ్రులు, విద్యాసంస్థల ప్రతినిధులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. కౌన్సెలింగ్ ఆపేయాలంటూ వారు చేసిన విజ్ఞప్తిని తిరస్కరించిన సుప్రీం కోర్టు.. విద్యార్థుల ఆరోపణలపై స్పందించాలంటూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను ఆదేశించింది.

విచారణ కమిటీ..

నీట్ పరీక్ష నిర్వహణ, ఫలితాల వెల్లడిలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. నలుగురు సభ్యులతో కేంద్ర విద్యాశాఖ ఏర్పాటు చేసిన ఈ కమిటీ తాజాగా నివేదిక ఇచ్చింది. ఈ సూచనల మేరకు గ్రేస్ మార్కులు తొలగింపు, బాధిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సుప్రీంకోర్టుకు కేంద్రం వివరించింది.

ఇరిగేషన్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం

: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రీడిజైన్ పేరుతో దుర్వినియోగం చేసిందని ఆరోపణ
9వేల కోట్లు ఖర్చు చేసి ఒక్క ఎకరాకూ నీరు ఇవ్వలేదన్న భటి
గత ప్రభుత్వం విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేసిందన్న పొంగులేటి

4లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

గొర్రెల కుంభకోణంపై ఈడీ కేసు

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి:
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల స్కాం కేసులో విచారణకు ఇడి రంగంలోకి దిగింది. ఈ కేసులో రూ. 700 కోట్ల అవినీతి జరిగినట్టు ఆరోపణలు రా వడం తో ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పిఎంఎల్ఎ) కింద ఇడి విచారణ చేపట్టేందుకు సిద్ధం అయ్యింది. ఈ చట్టం కింద ఇసిఐఆర్‌ను ఇడి నమోదు చేసింది. ఈ సందర్భంగా మ నీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఏ) కింద దీనిపై విచారణ చేపట్టాలని నిర్ణయించడంతో పాటు ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గొ ర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య ఎండికి ఇడి లేఖ రాసిం ది. గొర్రెల పంపిణీకి సంబంధించిన అన్ని వివరాలు ఇవ్వాలని ఆ సంస్థను ఆదేశించింది. గొర్రెల కొనుగోళ్ల కోసం ఏ యే జిల్లాలో ఏ అధికారి ఖాతాలో డబ్బుజమైంది..? ఎంత జమ చేశారు%ౌ%? తదితర వివరాలను ఇవ్వాలని సూచించింది. దీం తోపాటు గొర్రెల ర వాణా కోసం కాంట్రాక్టు కుదుర్చుకున్న ఏజెన్సీల వివరాల గురిం చి కూడా ఇవ్వాలని ఇడి ఈ లేఖలో కో రింది.

ఈ నేపథ్యంలోనే జిల్లాల వారీగా లబ్ధిదారుల పేర్లు, వారి అడ్రస్, ఫోన్ నంబర్లు, వారి బ్యాంకు ఖాతాల వివరాలు, వారి చెల్లించిన డిడిల సమాచా రం, వాటి తాలుకూ బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి ఆ లేఖలో సూచించింది. వీరితో పా టు గొర్రెలు అమ్మిన వారి వి వరాలు, వారి పేర్లు, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను కూడా ఇవ్వాలని ఇడి పేర్కొంది. దీం తోపాటు జిల్లాల వారీగా గొర్రెల రవాణాకు ఉపయోగించిన వా హనాలు, ఆయా వాహనాల నెంబర్‌లతో పాటు గొర్రెల మేత కోసం వాడినదాణా, ఆ దాణా ఎవరి దగ్గరి నుంచి కొనుగోలు చేశారు, జిల్లాల వారీగా వివరాలను, వారికి చెల్లించిన బ్యాంకు వివరాలను పేర్కొనాలని ఇడి తెలిపింది. ఇవన్నీ అందజేయాలని ఆదేశిస్తూ ఇడి లేఖ రాయడం ప్రస్తుతం తెలంగాణలో సంచలనం సృష్టించింది%పశుసంవర్ధకశాఖ మాజీ ఎండి రాంచందర్ నాయక్, అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లపై ఏసిబి కస్టడీ విచారణ కొనసాగుతుండగా గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ ఏజెన్సీల వివరాల గురించి కూడా ఇడి ఆరా తీస్తోంది. గొర్రెలను అమ్మిన వారికి కాకుండా ఇతర బినామీ లకు డబ్బులను ఎందుకు బదలాయించాల్సి వచ్చిందన్న ప్రశ్నకు ప్రస్తుతం ఏసిబి కస్టడీలో ఉన్న అధికారులు జవాబు ఇవ్వలేదని సమాచారం.మరోవైపు గొర్రెల పంపిణీ పథకంలో అవినీతి జరిగిందన్న ఏసిబి అధికారులు ఈ కేసులో పది మంది నిందితులను గుర్తించారు.

కాగా, తెలంగాణలో గొర్రెల కొనుగోళ్లలో రూ.700 కోట్ల స్కాం జరిగిందని ఏసిబి ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే గొర్రెల కొనుగోలు వ్యవహారంపై ఇడి ఫోకస్ పెట్టింది. ఎసిబి కేసు ఆధారంగానే ఇడి దర్యాప్తు ప్రారంభించనుంది. గొర్రెల పంపిణీలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఇడి రంగంలోకి దిగడంతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి.

తెలుగు పాఠ్యపుస్తకాల్లో
కెసిఆర్ పేరు ఉంటే తప్పేంటి: సబితా ఇంద్రారెడ్డి

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి:
తెలుగు పాఠ్యపుస్తకాల్లో కెసిఆర్ పేరు ఉంటే తప్పేంటని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. పాఠ్యపుస్తకాల్లో కెసిఆర్‌ఫొటో, గుర్తును తొలగించాలనే ఆలోచనను పక్కన పెట్టి పాలనపై దృష్టి సారించాలని సిఎం రేవంత్‌కు ఆమె సూచించారు. పక్క రాష్ట్రం ఎపిలో జగన్ బొమ్మలతో కూడిన కిట్లను పిల్లలకు యథావిధిగా పంపిణీ చేయాలని నిర్ణయించారని వెల్లడించారు. ప్రజాధనం వృధా చేయవద్దని అధికారులకు ఆ రాష్ట్ర సిఎం చంద్రబాబు హుందాగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చంద్రబాబును చూసి రేవంత్ రెడ్డి నేర్చుకోవాలని హితవు పలికారు. తమిళనాడులోను స్టాలిన్ ముఖ్యమంత్రి కాగానే జయలలిత ఫొటోతో ఉన్న పుస్తకాలు, బ్యాగ్స్‌ను యథావిధిగా విద్యార్థులకు ఇచ్చి హుందాతనాన్ని చాటుకున్నారన్నారు. మరి

రేవంత్ రెడ్డి హుందాతనం ఎక్కడకు పోయిందని ప్రశ్నించారు.ఒకటి నుంచి పదవ తరగతి వరకు తెలుగు పాఠ్యపుస్తకాల్లో కెసిఆర్ పేరు ఉండటంతో ఆ పుస్తకాలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలపై సబిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నెలలైనా పాలనపై దృష్టి పెట్టలేదని చెప్పడానికి ఈ వ్యవహారమే నిదర్శనమన్నారు. విద్యార్థులకు ఇచ్చిన పుస్తకాల్లో కెసిఆర్ పేరు ఉందని, బుక్స్ వెనక్కి తెప్పించడం, ఆ పేజీలను చించేయడం, ఆ పేజీలపై మరో పేజీని అతికించడం సమంజసమా? అని ప్రశ్నించారు. చించేసిన పేజీల వెనుక వందేమాతరం, జనగణమన, ప్రతిజ్ఞలు ఉన్నా పట్టదా? అని నిలదీశారు. కెసిఆర్ మీద కోపంతో జాతీయ గీతాన్ని అవమానిస్తారా? అని మండిపడ్డారు. పుస్తకాలు, యూనిఫామ్స్ ఆలస్యంగా అందించే సంస్కృతికి తాము ముగింపు పలికామన్నారు. ఈ ఏడాది పుస్తకాలతో పాటు బ్యాగ్స్ ఇవ్వాలని కెసిఆర్ ఆదేశించారని, దానిని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇక ఆకస్మిక తనిఖీలు



హైదరాబాద్ ప్రజావినికిడి:
కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని క్షేత్ర స్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేసేందుకు జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్ సన్నద్ధమవుతోంది. ప్రాజెక్టులోని వివి ధ రకాల నిర్మాణ పనులు,వాటి డిజైన్లు , తదితర అంశాలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్ర స్థాయిలో తనిఖీల ద్వారా సేకరించాలన్న అభిప్రాయంతో ఉన్నట్టు తెలిసింది. ఎత్తిపోతల పథకంలో భాగంగా గోదావరి నదిపై నిర్మించిన బ్యారేజిలకు సబంధించిన లోపాలపైన మధ్యంతర నివేదికలు అందజేయాలని నిపుణుల కమిటీని ఆదేశించింది.మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆ నకట్టలపై రెండు వారాల్లోపు మధ్యంతర నివేది క ఇవ్వాలని నిపుణుల కమిటీని జస్టిస్ పిసి ఘో ష్ ఆదేశించారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ జరుపుతున్న కమిషన్ గురువారం నిపుణుల కమిటీతో సమావేశమైంది.

ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలను సందర్శించిన కమిటీ సభ్యులు వారి పరిశీలన, అధ్యయనంలో గుర్తించిన అం శాలను జస్టిస్ పిసి ఘోష్ కమిషన్‌కు వివరించారు. సాంకేతిక పరమైన అంశాలు, అంతర్జాతీ య పరంగా అవలంభించే విధానాలను కమిషన్‌కు వివరించారు. బ్యారేజీలుగా నిర్మించి ఎక్కు వ నీటిని నిల్వ చేయడం వల్లే సమస్య తలెత్తింద ని వారు కమిషన్‌కు చెప్పినట్లు సమాచారం.ఈ పరిశీలన అంశాల ఆధారంగా రెండు వారాల్లో గా మధ్యంతర నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాత పూర్తి నివేదిక ఇవ్వాలని నిపుణుల కమిటీకి జస్టి స్ పిసి ఘోష్ స్పష్టం చేశారు. హైడ్రాలజీ విభాగానికి చెందిన ఇంజినీర్లను కమిషన్ విచారణ చేసింది. వారిని కూడా అఫిడవిట్లు దాఖలు చే యాలని ఆదేశించింది. అఫిడవిట్లు అన్నీ అందా క, వాటిని పరిశీలించిన తర్వాత బీఆర్కే భవన్‌లోనే బహిరంగ విచారణ చేసేందుకు జస్టిస్ పి సి ఘోష్ సిద్ధమవుతున్నారు. అఫిడవిట్ల పరిశీలన అనంతరం ఈ పథకం పనులతో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న వారికి నోటీసులు ఇచ్చేందుకు కమిషన్ సిద్ధమవుతోంది.

సాంకేతిక అంశాల అనంతరం ఆర్థిక అంశాలపైన కూడా కమిషన్ దృష్టి సారించనుంది. ఆనకట్ట నిర్మాణ పనుల ప్రాథమిక అంచనాలు,పనులు జరుగుతుండగానే వాటి పెంపుదల, కాళేశ్వరం పథకం నిర్మాణం కోసం ఆర్థిక సంస్థల ద్వారా తెచ్చిన రుణాలు, వడ్డీ రేట్లు, తదితరాలపై విచారణ చేయనున్నారు. కొంతమంది వ్యక్తుల నుంచే కాకుండా , ఇతర మార్గాల్లో కూడా కమిషన్ సమాచారాన్ని సేకరిస్తోంది. విజిలెన్స్ విభాగం ఇచ్చిన మధ్యంతర నివేదిక సమర్పించాలని గతంలోనే కమిషన్ ఆదేశించినా అది ఇప్పటికీ చేరలేదని అంటున్నారు. దీంతో వెంటనే నివేదిక సమర్పించాలని కమిషన్ మరోమారు స్పష్టం చేసింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్(కాగ్) నుంచి కమిషన్ నివేదిక కోరింది. విచారణ ప్రక్రియలో భాగంగా కొన్ని ప్రాంతాలకు ఆకస్మిక పర్యటనలకు కూడా వెళ్లాలని జస్టిస్ పిసి ఘోష్ భావిస్తున్నట్లు సమాచారం.

జెఎన్‌టియూ ప్రొఫెసర్ సీబీ కామేశ్వర రావు ఛైర్మన్‌గా ఏర్పాటైన కమిటీలో విశ్రాంత సీఈ సత్య నారాయణ, వరంగల్ నిట్ ప్రొఫెసర్ రమణ మూర్తి, ఓయూ ప్రొఫెసర్ రాజశేఖర్ సభ్యులుగా, ఇఎన్‌సి అనిల్ కుమార్ కన్వీనర్‌గా ఉన్నారు. కమిటీ ఇప్పటికే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేయడంతో పాటు లోపాలను పరిశీలించింది. మేడిగడ్డ ఆనకట్టలో పియర్స్ భూమిలోకి కుంగడం, ఇతర సమస్యలకు కారణాలతో పాటు అన్నారం, సుందిళ్ల ఆనకట్టల వద్ద ఉత్పన్నమైన నీటి లీకేజిలు , బుంగలు తదితర సమస్యలకు గల కారణాలను అధ్యయనం చేశారు. తమ పరిశీలన, అధ్యయనంలో వచ్చిన అంశాలను కమిటీ సభ్యులు జస్టిస్ పీసీ ఘోష్‌కు వివరించారు.

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో జపాన్ రాయబారి భేటీ

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి:
మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో (ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డిలో) అధునాతన వసతుల తో సిఎం క్యాంప్ ఆఫీసు సిద్ధమవుతోంది. మూడు, నాలుగు నెలల్లో ఈ నిర్మాణం పూర్తవుతుందని అధికారులు తెలిపారు. ఆరు వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనంగా దీనిని నిర్మిస్తున్నారు. మంత్రులు, సీనియర్ అధికారులతో సిఎం అత్యవసర సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా ఈ భవనం రూపుదిద్దుకుంటోంది. జీ ప్లస్ 1గా ఈ భవనం నిర్మాణం జరుగుతోంది. ఇందులో సమావేశం హాల్, నాలుగు సూట్లు, వంటగది ఉంటుంది. తక్కువ నిర్మాణ వ్య యంతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రోడ్లు భవనాల శాఖ అధికారులు దగ్గరుండి దీనిని పర్యవేక్షిస్తూ ఈ క్యాంప్ ఆఫీసును నిర్మిస్తున్నారు. వచ్చే మూడు, నాలుగు నెలల్లో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతుందని అధికారులు తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జూబ్లీహిల్స్‌లో ని తన నివాసం నుంచే విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారిక, అనధికారిక సమావేశాలు అక్కడే నిర్వహిస్తున్నారు.

సచివాలయంలో అధికారులతో రేవంత్ కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. దీంతోపాటు కొద్ది రోజులుగా బంజారాహిల్స్ లోని రోడ్డు నంబర్ 12లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సిఎం సమావేశాలను జరుపుతున్నారు. ఇటీవల రుణమాఫీ పథకంపై అధికారులు, మంత్రులతో సిఎం సమీక్ష చేశారు. సిఎం నివాసానికి ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి కేవలం 2 కి.మీ.ల దూరంలోనే ఉన్నందున, కార్యాలయ సమయాల్లో ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన అవసరం ఉండదని దీనిని క్యాంపు కార్యాలయానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ ఇనిస్టిట్యూట్‌లో హెలిప్యాడ్ కూడా ఉంది, ఇతర ప్రాంతాల నుంచి నేరుగా అక్కడ దిగాలనుకున్నా అది ఉపయోగపడు తుందని సిఎం భావిస్తున్నట్టుగా తెలుస్తోంది. గతంలో పనిచేసిన సిఎంలు ఈ ఇనిస్టిట్యూట్‌లో అనేక సమీక్ష సమావేశాలు నిర్వహించారని, కోవిడ్ -19 మహమ్మారి సమయంలో, కొత్త సచివాలయం నిర్మాణంలో ఉన్నప్పుడు ఈ భవన సముదాయం కీలక సమావేశాలకు ఉపయోగపడిందని అధికారులు తెలిపారు. ఈ భవనం పూర్తయితే ఎంసిహెచ్‌ఆర్డీలో సిఎం క్యాంప్ కార్యాలయం కొనసాగనుంది.

పాఠ్యపుస్తకాలు వెనక్కి

హైదరాబాద్ జూన్ 13, ప్రజావినికిడి:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు వెనక్కి తీసుకోవాల ని విద్యాశాఖ ఆదేశించింది. బుధవారం పాఠశాల ల్లో ఒకటవ తరగతి నుంచి పదోతరగతి వర కు వి ద్యార్థులకు అధికారులు పాఠ్యపుస్తకాలు వ ర్క్‌బుక్‌లు పంపిణీ చేశారు.24 లక్షల మంది వి ద్యార్థులకు 2కోట్ల 10లక్షలు పాఠ్యపుస్తకాలు ము ద్రించారు.ఇందుకోసం రూ.120 కోట్లు వెచ్చించారు. ఇప్పుడు 24 లక్షల పుస్తకాలు తిరిగి వెనక్కు తీసుకుంటున్నారు. ఒక్క పుస్తకానికి క నీసం రూ. 20 ఖర్చు అయిందనుకున్నా వీటి విలువ దాదాపు 5 కోట్లు ఉంటుందని భావిస్తున్నా రు.ఒక చిన్న ముద్రణ తప్పు వల్ల ఈ విద్యాశా ఖ పె ద్ద మూల్యమే చెల్లించుకోవాల్సి వచ్చిందని భావిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రా రంభించిన తొలిరోజు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశామన్న ఆనందం ప్రభుత్వ వర్గాల్లో లేకుండా పో యింది. పాఠ్యపుస్తకాల్లో ముందు మాట మా ర్చకుండా ముద్రించడం వల్ల ఈ పరిస్థితి తలెత్తిం ది. దీంతో అన్ని పాఠశాలల హెడ్‌మాస్టర్ల నుండి ఒ కటి నుండి పదోతరగతి వరకు మొదటి భాష తె లుగు పాఠ్యపుస్తకాలను తక్షణమే సేకరించి భద్రపరుచాలని ఎంఈఓలకు ఆదేశాలు జారీ అయ్యాయి.

మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్, కిషన్ రెడ్డి

న్యూ ఢిల్లీ: జూన్ 13, ప్రజావినికిడి:
ఢిల్లీలోని హోంశాఖ కార్యాలయంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. మరోవైపు కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కష్టం వల్లే తెలంగాణలో బిజెపి గ్రాఫ్ క్రమంగా పెరుగుతోందన్నారు. తమ ఓటింగ్ శాతం అసెంబ్లీ ఎన్నికల నుంచి లోక్ సభ ఎన్నికల నాటికి 14 శాతం నుంచి 36 శాతానికి పెరిగిందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన ఓటర్లు కూడా లోక్ సభ ఎన్నికల్లో మాత్రం బిజెపికి వేశారని తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శుక్రవారం14 జూన్ 2024

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు.

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.

సూర్యాపేట ప్రతినిధి: జూన్ 13, ప్రజావినికిడి: విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించే ఎటువంటి అధికారి ,ఉద్యోగి అయిన చర్యలు తప్పవని కలెక్టర్ ఎస్ వెంకట్రావు హెచ్చరించారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సిహెచ్ ప్రియాంకతో కలిసి అధికారులతో వెబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఏ ప్రభుత్వ శాఖకు చెందినవారైనా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని, ఎవరికీ ఎటువంటి మినహాయింపులు లేవన్నారు. కలెక్టరేట్ కార్యాలయంలోని ఔట్సోర్ సిబ్బంది తమకు కేటాయించిన విధులను సమయపాలన పాటిస్తూ పని చేయాలన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని తెలిపారు. సక్రమంగా పనిచేసేవారిని ప్రోత్సహిస్తామని విరుద్ధంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు చేపడతామన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఒక ఔట్సోర్సు ఉద్యోగి విధులకు హాజరు కావడంలేదని జాయింట్ కలెక్టర్ పరిశీలనలో వెల్లడి కాగా ఆ శాఖకు చెందిన జిల్లా అధికారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగిందని, ఏ అధికారిని ఉపేక్షించేది లేదని, ఇకనుండి జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని అన్ని శాఖల సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ తెలిపారు.

విలువల శిఖరం రామోజీరావు

రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

ప్రజావినికిడి,(హైదరాబాద్):
ఇటీవల స్వర్గస్తులైన ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పరామర్శించారు.కీ.శే. రామోజీరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. రామోజీరావు తో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఒక కుగ్రామం నుంచి వచ్చి అనేక వ్యాపారాలు చేసి ఒక విజయవంతమైన వ్యక్తిగా ఎదిగిన రామోజీరావు స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని అయన కొనియాడారు.

రెండు దశబ్దాలుగా ఈనాడు దినపత్రిక, ఈటీవీ,అన్నదాత, తెలుగు-వెలుగు వంటి పత్రికలతో తెలుగు నేలకు,తెలుగు భాషకు,తెలుగు ప్రజలకి విశేషంగా సేవ చేసిన విలువల శిఖరం కీ.శే.రామోజీ రావు అయన లేని లోటు పూడ్చలేనిది.. తెలుగు భాష,తెలుగు నేల,తెలుగు మీడియా ఉన్నంత కాలం రామోజీరావు కీర్తి ఉంటుందని అయన అన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

: మిద్దెల జితేందర్

కాంగ్రెస్ పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్..

TELANGANA PR CONGRESS SEVA DAL
తెలంగాణ వా దళ్
దేశాయ్
అధ్యక్షులు
భారత కాంగ్రెస్ సేవాదళ్
మిద్దెల జితేందర్
అధ్యక్షులు
గాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవ

ప్రజావినికిడి,(ఆర్కేపురం):
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేటలోని సేవాదళ్ రాష్ట్ర కార్యాలయంలో మిద్దెల జితేందర్ సయ్యద్ ఇస్మాయిల్ కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు.అదే విధంగా కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ ను బలోపేతం చేసేందుకు పాటుపడాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

: సయ్యద్ ఇస్మాయిల్

కాంగ్రెస్ పార్టీ,సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.తనను పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ కు సయ్యద్ ఇస్మాయిల్ కృతజ్ఞతలు తెలిపారు.

నీట్ పరీక్షను రద్దు చేసి మరల నిర్వహించాలి..

రంగారెడ్డి జిల్లా ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్..

ALL EYES ON NEET 2024
Boycott NTA
N - National
T - Thug
A - Agency
NSUI DEMANDS
NEET Scam
NSUI
NSUI

ప్రజావినికిడి,(రంగారెడ్డి):
ఇటీవల విడుదల అయిన నీట్ ఫలితాలలో అవకతవకలు జరిగిన కారణంగా అనేక మంది విద్యార్థులు ఆందోళనతో ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు మనకు విదితమే,ఈ సందర్భంగా నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకల దృశ్య ఆ పరీక్షను వెంటనే రద్దు చేసి మరల నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా పార్టీ ఆఫీసు లో జిల్లా అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వనికి పార్టీల పొత్తులపై ఉన్న శ్రద్ధ,విద్యార్థుల భవిష్యత్తుపై లేదని, జరిగిన ఆత్మహత్యలకు ముమ్మాటికీ కేంద్ర ప్రభుత్వం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సి కారణం అని,విద్యార్థులకు సరియైన న్యాయం చేయకపోతే ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రంజిత్,అమీర్,దీక్షిత్, నందకిశోర్,రోహిత్,సాయి చైతన్య, మనిదీప్,తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఆపలేదని..

బస్సుకు అడ్డంగా కూర్చొని మహిళ నిరసన..

ప్రజావినికిడి,(వరంగల్): వరంగల్ బస్టాండ్ నుంచి నెక్కొండ-మహబూబాద్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సులో ఒక మహిళ తన ఇద్దరు కుమార్తెలను ఎక్కించారు.దివ్యాంగుడైన కుమారుడిని లోపలికి ఎక్కించేందుకు సదరు మహిళ కిందకు దిగగా.. బస్సు డ్రైవర్ ఆమె ఎక్కక ముందే బస్సును పోనిచ్చాడు.దీంతో ఆ మహిళ ఆటోలో బస్సు వద్దకు వచ్చి రోడ్డుపై బస్సుకు అడ్డంగా కూర్చొని నిరసన వ్యక్తం చేసింది.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ.

ప్రజావినికిడి, (చెన్నూర్):జూన్,13: అధికారంలో ఉన్న,లేకున్నా, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తుంది. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నది.చెన్నూరు నియోజకవర్గం, క్యాతనపల్లి మున్సిపాలిటీ అమరవాది గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త నంది వెంకటస్వామి ఇటీవల పాముకాటుకు గురై స్వర్గస్తులవగా వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందించడం జరిగినది.మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు %ఽ% చెన్నూర్ మాజీ శాసనసభ్యులు బాల్క సుమన్ ప్రత్యేక చొరవ చూపి త్వరితగతిన రెండు లక్షల రూపాయల చెక్కును అందించేలా కృషి చేశారు.బాల్క సుమన్ ఆదేశాల మేరకు టౌన్ ప్రెసిడెంట్ కంభగోని సుదర్శన్ గౌడ్ మరియు స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ జిలకర మహేష్ మృతుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు స్వయంగా చెక్కును అందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కౌన్సిలర్ జాడి శ్రీనివాస్,స్థానిక నాయకులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపిన ఏడెల్లి

ప్రజావినికిడి,(అంబర్ పేట్): కేంద్రంలోని ఇద్దరు మంత్రులను ఢిల్లీలోని శాస్త్రి భవన్ లో కేంద్ర బొగ్గు గనులు %ఽ% మైనింగ్ శాఖ మంత్రి కిషన్ రెడ్డి,హెూంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్ కుమార్ ను సికింద్రబాద్ పార్లిమెంట్ నియోజకవర్గం బిజెపి జాయింట్ కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం నుండి ఇద్దరు బిజెపి మంత్రులకు అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అంతే కాకుండా వీరిపై పూర్తి విశ్వాసం ఉంచడం దేశ భవిష్యత్తుకు నిదర్శనమని స్పష్టం చేశారు.

ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన సీసీఎస్ ఇన్స్పెక్టర్ సుధాకర్..

ప్రజావినికిడి,(హైదరాబాద్):హైదరాబాద్ లంచం తీసుకుంటూ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. రూ.3లక్షలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఓ కేసు విషయంలో సుధాకర్ మూడు లక్షలు డిమాండ్ చేయగా.. బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు వల పన్ని సుధాకర్ నగదు తీసుకుంటుండగా పట్టుకుని అరెస్టు చేశారు.అనంతరం సీసీఎస్ కార్యాలయంలో సోదాలు చేస్తున్నారు.

పట్టుదలతో చదివితే మీ జీవితమే మారుతుంది..

నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్..

ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ డివిజన్ పరిధిలో నాగోల్ ప్రభుత్వ పాఠశాలలో అలాగే మన్సూరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం కి ముఖ్య అతిథిగా హాజరైన నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ,ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నతమైన విద్యా బోధన సాగుతుందని అందుకోసం విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత పదవులు ఉన్నారని గుర్తు చేశారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు,స్కూల్ దుస్తులు అందిస్తుందని తెలిపారు.విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మి దేవి,పీటర్,దినేష్, నాయకులు కేశిరెడ్డి పద్మ రెడ్డి,రావుల శ్రీనివాస్ గౌడ్, నరేందర్ రెడ్డి,మనోజ్, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్.ఎన్.డి.పీ.అధికారులతో సమావేశం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
గురువారం రోజు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎస్.ఎన్.డి.పీ.అధికారులచే తన నివాసంలో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ఎక్కడెక్కడ ఎస్.ఎన్.డి.పీ.పనులు జరుగుతున్నాయో వాటి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.ఎస్.ఎన్.డి.పీ.ఫేస్ 2 లో పనుల్లో బాగంగా తీవ్రమైన సమస్యలు గుర్తించి దాదాపు 23 కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది.గతంలో దాదాపు 193 కోట్ల రూపాయలు మంజూరు చేయించి పనులు దాదాపు పూర్తి కావొచ్చింది.అందులో భాగంగానే అతి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్న డి మార్ట్ నుంచి రెడ్డి కాలనీ మీదుగా,వెంకటరమణ కాలనీ నుంచి సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు,వందనపూరి కాలనీ నుంచి కె.కె.గార్డెన్స్ వరకు పనులు చేయడం జరుగుతుందని అన్నారు.అలాగే వంగ శంకరమ్మ నుంచి పద్మ నగర్ కాలనీ గుండా శ్రీనివాస కాలనీ మీదుగా ఒక డ్రైన్ నిర్మించడం జరిగింది అని,అలాగే చంద్రగార్డెన్స్ నుంచి సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ నుంచి ఉదయ్ నగర్ కాలనీ గుండా మరొక డ్రైన్ నిర్మించడం జరిగింది అని,సింగిరెడ్డి శివారెడ్డి ఫంక్షన్ హాల్ వెనుక కొంత మేర పనులు మందగించిన నేపథ్యంలో మొన్న పడిన వర్షాలకు కాలనీ నందు వరదనీరు చేరడం జరిగింది అని,మిగిలిన డ్రైన్ పనులు వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు.అట్టి డ్రైన్స్ పనుల విషయంలో స్థానిక నాయకులు అధికారులను వేధించడం జరుగుతుంది అని మా దృష్టికి రావడం జరిగింది అని తెలిపారు.రాబోయే వర్షకాలం దృష్ట్యా అట్టి పనులు చేయకుండా అపి వర్షంనీరు ఇండ్లలోకి వస్తే స్థానిక శాసనసభ్యుల మీద నెట్టివేసే ధోరణి మార్చుకోవాలని సుధీర్ రెడ్డి తెలిపారు.అలాగే వెంకటరమణ కాలనీ నుంచి వచ్చే వరదనీరు పక్క డివిజన్ అయిన హస్తినపురం సాగర్ ఎంక్లేవ్ వద్దకు వచ్చి వరదనీరు నిలవడం జరుగుతున్న దృష్ట్యా వెంకటరమణ కాలనీ నుంచి వచ్చే వరదనీరు సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు,అలాగే క్రిస్టియన్ కాలనీ నుంచి వచ్చే వరదనీరు వెంకటరమణ కాలనీ గుండా సాగర్ రింగ్ రోడ్డు జంక్షన్ వరకు కలపడం జరుగుతుంది అని తెలిపారు.ఈ పనులు సకాలంలో పూర్తి అయితే నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయి అని తెలిపారు.ఇట్టి పనుల్లో భాగంగా అధికారులను వేధింపులకు గురిచేస్తే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య,కార్తిక్,హేము నాయక్,కిరణ్,రఫీ మరియు హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు సత్యంచారి,శ్రీనివాస్ నాయక్,రోహిత్ రెడ్డి
మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం నిర్లక్ష్యం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజావినికిడి,(హైదరాబాద్):
తాను ఈ ఆరు నెలల కాలంలో చాలా ప్రాజెక్టులను సందర్శించానని... గత ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రీడిజైన్ పేరుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరిశీలించారు. అనంతరం ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ప్రాజెక్టు పూర్తయ్యాక సీతారామ ప్రాజెక్టు కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.9 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. కేవలం రూ.2654 కోట్లతో అయ్యే ప్రాజెక్టును రూ.20 వేల కోట్లకు పెంచారని ఆరోపించారు. పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.గత ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు పెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. పెండింగ్ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 15 నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్షా ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..

ప్రజావినికిడి,(మహబూబ్ నగర్):
మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికలో గెలుపొందిన నవీన్ కుమార్ రెడ్డి గురువారం రోజు న శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారము కార్యక్రమంలో మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,వి. శ్రీనివాస్ గౌడ్,లక్ష్మా రెడ్డి,మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ కలిసి పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

షాద్ నగర్ లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికీ ఘన స్వాగతం..

బాణాసంచా, టపాసులతో దద్దరిల్లిన చౌరస్తా..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా గురువారం ప్రమాణ స్వీకారం చేసిన నవీన్ కుమార్ రెడ్డికీ షాద్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా షాద్ నగర్ చౌరస్తాలో భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. బాణాసంచా, టపాసులతో మారు మోగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ ర్యాలీతో షాద్ నగర్ ముఖ్య విధుల గుండా కృతజ్ఞతలు తెలుపుతూ బయలుదేరి వెళ్లారు. ఈ భారీ ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

యువతి అదృశ్యం..

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు...



ప్రజావినికిడి,(శంషాబాద్):జూన్ 13,
రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల పరిధిలోని ఇంటి నుంచి కాలేజీకి వెళ్లిన యువతి అదృశ్యమైన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. బుధవారం నాడు సుమారు 09:00 గంటలకు నానాజీపురం శృతి తండ్రి యాదయ్య,వయస్సు: 20 సంవత్సరాలు, విద్యార్థి, శంషాబాద్‌లోని గౌతమి కాలేజీకి రోజు మాదిరిగా వెళ్లింది. అయితే కాలేజీ పూర్తయిన తర్వాత ఆమె ఇంటికి తిరిగి 13:00 గంటలకు వచ్చేది,కానీ ఆమె ఇప్పటి వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఫిర్యాదుదారు ఆమె కుటుంబ సభ్యులు అతని కుమార్తె కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె జాడ లేదు తప్పిపోయిన మహిళ ఎత్తు 4.5 అడుగులు,చామన చాయా కలర్ ఉంటుంది బ్లాక్ కలర్ గౌను ధరించిన ఆమె తెలుగు భాషలు మాట్లాడుతుంది. ఇప్పటి వరకు తన కుమార్తె కోసం వెతికి దొరకకపోవడంతో ఫిర్యాదురాలు పి.ఎస్. కి వచ్చి అవసరమైన చర్య తీస్కోవాలని పిర్యాదు చేశారు.ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునామని శంషాబాద్ పోలీసులు తెలిపారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డికి
హైకోర్టులో చుక్కెదురు

జగన్ ప్రభుత్వానికి లబ్ది చేకూరేలా మద్యం విధానం

వాసుదేవరెడ్డిపై ఆరోపణలు

ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన వాసుదేవరెడ్డి

జూన్ 13,విజయవాడ **ప్రజావినికిడి:**
ముందస్తు బెయిల్ ఇవ్వొద్దని కోర్టుకు విజ్ఞప్తి ఏపీ బేవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ పై విచారణను ఏపీ హైకోర్టు ఈ నెల 18కి వాయిదా వేసింది. జూన్ 18 లోపు అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరించింది. వైసీపీ ప్రభుత్వానికి లబ్ది చేకూరేలా మద్యం విధానం రూపొందించారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే సీఐడీ అధికారులు హైదరాబాదులోని వాసుదేవరెడ్డి నివాసంలో సోదాలు జరిపారు. ఈ నేపథ్యంలో, తనను అరెస్ట్ చేయకుండా అడ్డుకునేందుకు వాసుదేవరెడ్డి ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ పై న్యాయస్థానం నేడు విచారణ చేపట్టింది.

వాసుదేవరెడ్డి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ కు సంబంధించి కీలక పత్రాలు మాయం చేశారని సీఐడీ తరపు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపించారు. వాసుదేవరెడ్డికి బెయిల్ మంజూరు చేయొద్దని కోర్టును కోరారు.

మెగా డీఎస్సీపై తొలి సంతకం

- సీఎంగా బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు...
- సచివాలయంలో కోలాహలం
- సాయంత్రం 4.41 గంటలకు సీఎంగా బాధ్యతలు
- ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఫైళ్లపై సంతకాలు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు
ముఖ్యమంత్రి
SRI NARA CHANDRABABU NAIDU
CHIEF MINISTER

జూన్ 13,విజయవాడ **ప్రజావినికిడి:**
టీడీపీ అధినేత చంద్రబాబు వేదమంత్రాల నడుమ ఏపీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాక్ లో ఉన్న చాంబర్ లో ఈ సాయంత్రం 4.41 గంటలకు చంద్రబాబు సీఎంగా బాధ్యతలు అందుకున్నారు.

చంద్రబాబు, నారా భువనేశ్వరి దేవుడి చిత్రపటాల వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం, చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన ముఖ్యమైన హామీలకు సంబంధించిన ఫైళ్లపై సంతకాలు చేశారు. చంద్రబాబు తన తొలి సంతకం... మెగా డీఎస్సీ ఫైలుపై చేశారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పై రెండో సంతకం చేశారు. పెన్షన్ ను రూ.4 వేలకు పెంచే ఫైలుపై మూడో సంతకం చేశారు. నాలుగో సంతకం... అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైలుపై చేశారు. ఐదో సంతకం... నైపుణ్య గణన (స్కిల్ సెన్సస్) ఫైలుపై చేశారు.

కాగా, సీఎం చాంబర్ లో చంద్రబాబుకు టీడీపీ అగ్రనేతలు, అధికారులు, విద్యార్థినులు శుభాకాంక్షలు తెలిపారు. చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా రాష్ట్ర సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా శుభాకాంక్షలు తెలిపారు.

మెగా డీఎస్సీలో భాగంగా 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇందులో ఎస్జీటీ పోస్టులు 6,371... స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 7,725... టీజీటీ పోస్టులు 1,781... పీజీటీ పోస్టులు 286, పీఈటీ పోస్టులు 132, ప్రిన్సిపల్స్ పోస్టులు 52 ఉన్నాయి.

జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్ నియామకం

జూన్ 13,విజయవాడ **ప్రజావినికిడి:**
జాతీయ భద్రతాసలహాదారుగా మరోసారి అజిత్ దోవల్‌ను నియమించారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాతీయ భద్రతాసలహాదారుగా ఆయనకు అవకాశం ఇవ్వడం ఇది మూడోసారి. అలాగే, ప్రధానమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీగా పీకే మిశ్రాకు మరోసారి అవకాశమిచ్చినట్లు తెలిపింది. జూన్ 10వ తేదీ నుంచి ఆయన బాధ్యతల్లో ఉన్నారని ఈరోజు వెల్లడించింది. ప్రధాని సలహాదారులుగా అమిత్ ఖరే, తరుణ్ కపూర్‌లను నియమించినట్లు పేర్కొంది.

వైజాగ్ లో ఆర్బిఐ ప్రాంతీయ కార్యాలయం.

RESERVE BANK OF INDIA

ప్రజావినికిడి, విశాఖ పట్నం జూన్ 13:
విశాఖపట్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని వి ఎం ఆర్ డి ఏ భవనంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్బీఐ అధికారులుభావిస్తున్నారు. ఆ భవనంలోని ఐదో అంతస్తును కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున ను ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ కోరారు. కాగా ప్రతి రాష్ట్రంలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయం ఉంటుంది. దీంతో రాష్ట్రంలోనూ ఈ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు.

REAL TEXTILES
Quality with Integrity
ఉమ్మడి నల్లగొండ ఖమ్మం వరంగల్
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ మెజార్టీ తో గెలుపొంది
నేడు ప్రమాణస్వీకారం చేసిన విజనరీ లీడర్
శ్రీ తీన్మార్ మల్లన గారి ని కలసి
హృదయపూర్వక శుభాకాంక్షలు తెలపడం జరిగింది
మీ కేపీ యాదవ్
Real Textiles Nagole Hyderabad 9866656616

ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లో ధనుష్ సినిమా నామినేట్



తమిళ చిత్రసీమలో అగ్రనటుడిగా సత్తా చాటుతున్నాడు ధనుష్. ఆయన నటుడిగానే కాకుండా గాయకుడు, దర్శకుడు, నిర్మాత, గీత రచయిత ఇలా మల్టీటాలెంటెడ్ కావడంతో ఆయనకు భారీగానే ఫ్యాన్స్ ఉన్నారు.అయితే, ఈ ఏడాది సంక్రాంతికి విడుదలైన 'కెప్టెన్ మిల్లర్' అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్‌లో కెప్టెన్ మిల్లర్ ఎంట్రీ ఇచ్చింది.అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రియాంక మోహన్, శివరాజ్ కుమార్, నివేద సతీష్ సహా పలువురు నటీనటులు ముఖ్య పాత్రలు పోషించారు. సత్యజ్యోతి ఫిల్మ్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు. సినిమా విడుదలై సమయంలో మిశ్రమ స్పందన వచ్చింది. కానీ, ధనుష్‌కు ఉన్న క్రేజ్ వల్ల రూ. 100 కోట్లకు పైగానే కలెక్షన్స్ రాబట్టింది.అయితే, తాజాగా చిత్ర నిర్మాణ సంస్థ సత్య జ్యోతి ఫిలిమ్స్ తన ఎక్స్ పేజీలో ఒక పోస్ట్ చేసింది. లండన్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ 2024 కార్యక్రమంలో కెప్టెన్ మిల్లర్ చిత్రం బెస్ట్ ఫారిన్ ఫిల్మ్ కేటగిరీలో నామినేట్ అయిందని తెలిపింది. ఉత్తమ విదేశీ సినిమా విభాగంలో కెప్టెన్ మిల్లర్ చిత్రం నామినేట్ అయినట్లు మేకర్స్ తెలిపారు. దీంతో ఆయన ఫ్యాన్స్ ఫుల్ జోష్‌లో ఉన్నారు.ధనుష్ ప్రస్తుతం తన 50వ చిత్రం రాయన్‌కి దర్శకత్వం వహించి, నటించారు. ఈ చిత్రాన్ని జూలై 26న విడుదల చేయనున్నారు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున కథానాయకులుగా కుబేర చిత్రంలో కనిపించనున్నారు. పాన్ ఇండియా రేంజ్‌లో సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇందులో రష్మిక మందన హీరోయిన్‌గా నటిస్తుంది.

ప్రభాస్.. మరో బాలీవుడ్ కాంబో..!



ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత డిమాండ్ ఉన్న నటులలో ఒకడిగా నిలిచారు. ఆయన నటించిన 'బాహుబలి' – సలార్ చిత్రాలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తర్వాత, ప్రభాస్ పేరు పాన్–ఇండియా స్థాయిలో మారుమ్రోగిపోయింది. ఈ నేపథ్యంలో, బాలీవుడ్ నిర్మాణ సంస్థలు ప్రభాస్ తో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. టీ సిరీస్ సంస్థ ఇప్పటికే ప్రభాస్ తో 'ఆదిపురుష్' అనే సినిమా నిర్మించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోయినా, టీ సిరీస్ ముందుగానే బిజినెస్ డీల్స్ క్లోజ్ చేసుకోవడంతో మంచి లాభాలు తీసుకొచ్చింది. దీంతో, టీ సిరీస్ మరోసారి ప్రభాస్ తో సినిమా చేయాలని నిర్ణయించుకుంది. ముందుగానే ప్రభాస్ కు భారీ మొత్తంలో అడ్వాన్స్ ఇచ్చినట్లు సమాచారం. ప్రభాస్ కోసం ప్రస్తుతం కొన్ని కథలు సిద్ధం చేయించే పనిలో టీ సిరీస్ బిజీగా ఉంది. ఇందులో సిద్దార్థ్ ఆనంద్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. సిద్దార్థ్ ఆనంద్ గతంలో 'వార్' సినిమాతో పెద్ద విజయాన్ని అందుకున్నాడు. 'వార్' తర్వాత ప్రభాస్ తో సినిమా చేయాలని అనుకున్న సిద్దార్థ్, అప్పట్లో కుదరకపోయిన ప్రాజెక్ట్ ని ఇప్పుడు పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు టాక్ వస్తోంది. ప్రభాస్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్ట్ లతో బిజీగా ఉన్నాడు. కల్కి 2898 రిలీజ్ తరువాత మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ అనే సినిమాను పూర్తి చేయనున్నాడు. ఇక సందీప్ వంగా దర్శకత్వంలో 'స్పిరిట్', హను రాఘవపూడిలతో ఒక పీరియాడిక్ డ్రామా చేయాల్సి ఉంది. ఈ ప్రాజెక్ట్ లను పూర్తి చేయడానికి ఇంకా రెండు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. ఈ సమయంలో, సిద్దార్థ్ ఆనంద్ కూడా ప్రభాస్ తో సినిమా చేసే అవకాశం కోసం ఆగాల్సి ఉంటుంది. అయితే ఇందులో బలంగా వినిపిస్తున్న పేరు సిద్దార్థ్ ఆనంద్. అతను ప్రభాస్ తో పని చేయడానికి సిద్ధంగానే ఉన్నాడు. అయితే, ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కాలంటే మరో రెండేళ్ల టైమ్ పట్టవచ్చు. అందువల్ల, ప్రభాస్ ఇతర కమిట్‌మెంట్లతో పూర్తి అవ్వగానే, సిద్దార్థ్ ఆనంద్ ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుంది. ఈ లోగా, మరొక దర్శకుడు ప్రభాస్ తో టచ్ లోకి వస్తే, ఆ సినిమాని టీ సిరీస్ లో చేసే అవకాశం కూడా ఉంది. తప్పనిసరిగా, టీ సిరీస్ తో సినిమా మాత్రం ఖాయం. దర్శకుడు ఎవరన్నది ప్రభాస్ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది.


THE JOURNEY OF A BOSS LADY BEGINS...
LANDING ON JUNE 14th AT 11:07 AM

'రాబిన్‌హుడ్' అప్డేట్ రివీల్ కి టైమ్ లాక్

వెంకీ కుడుముల దర్శకత్వంలో నటుడు నితిన్ ఒక ప్రాజెక్ట్ ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ థ్రిల్లింగ్ సినిమాకి రాబిన్‌హుడ్ అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు.తాజాగా మూవీ మేకర్స్ ఈ సినిమాలో హీరోయిన్ ని రేపు అంటే జూన్ 14న ఉదయం 11:07 గంటలకి రివీల్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమా డిసెంబర్ 20, 2024న విడుదల కానుంది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్ర ప్రసాద్ మరియు వెన్నెల కిషోర్ కీలక పాత్రలు పోషించారు. నవీన్ యెర్నేని మరియు వై రవి శంకర్ నిర్మించిన ఈ చిత్రానికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

సామ్ బిగ్ అనౌన్స్మెంట్.. త్వరలోనే!!

స్టార్ హీరోయిన్ సమంత ఈ మధ్య వార్తల్లో నిలుస్తూనే ఉంటోంది. హీట్ పుట్టించే పిక్స్ షేర్ చేస్తూ వైరల్ అవుతోంది. ఒక్కోసారి హెల్త్ కు సంబంధించిన పోస్టులు పెడుతుంటోంది. సిల్వర్ స్క్రీన్ పై ఆమె కనిపించి చాలా నెలలు గడవగా.. ఇటీవల తన సొంత బ్యానర్ ట్రాలాలా మూవీంగ్ పిక్చర్స్ పై 'మా ఇంటి బంగారం' మూవీ అనౌన్స్ చేసింది. కానీ ఇప్పటి వరకు ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ కాలేదని వార్తలు వస్తున్నాయి.అంతేకాదు.. ఆమె మయోసైటిస్ నుంచి ఇంకా పూర్తిగా బయటపడలేదని, చికిత్స తీసుకుంటుందని కూడా టాక్ వినిపిస్తోంది. దీనిపై సామ్ స్పందించకపోయినా.. ఇటీవల ఈషా ఫౌండేషన్ సద్గురు వద్ద ధ్యానం చేస్తున్నట్లు పోస్ట్ పెట్టింది. అయితే త్వరలో ఆమె యాక్ట్ చేసిన సిటాడెల్: హనీ బన్నీ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. అంతకుముందు ఆమె నుంచి మరో అనౌన్స్మెంట్ రానుందని ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.సమంత మాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయినట్లు వార్తలు వస్తున్నాయి. పదేళ్లకు పైగా సినిమాలు చేస్తున్నా.. ఇప్పటి వరకు ఒక్క మలయాళం మూవీలో కూడా సామ్ నటించలేదు. ఇప్పుడు మమ్ముట్టి, గౌతమ్ వాసుదేవ మీనన్ కాంబోలో తెరకెక్కనున్న సినిమాలో సమంత హీరోయిన్ గా ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మరికొద్ది రోజుల్లో ఈ మూవీ సెట్స్ పైకి కూడా వెళ్లనున్నట్లు సమాచారం. చెన్నైలో ఈ థ్రిల్లర్ మూవీ షూట్ ఎక్కువగా జరగనుందని టాక్.అయితే ఈ సినిమాలో ముందు నయనతారను హీరోయిన్ గా ఫిక్స్ చేశారు మేకర్స్. కానీ ఆమె తన పర్సనల్ రీజన్స్, వర్క్ కమిట్మెంట్స్ కారణంగా ప్రాజెక్టు నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దీంతో సమంతకు ఈ బిగ్ ఆఫర్ దక్కినట్లు టాక్ వస్తోంది. ఏదేమైనా సమంత బంపర్ ఆఫర్ చేజిక్కించుకున్నట్లే. త్వరలోనే మేకర్స్ ఈ విషయాన్ని అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని వినికిడి.ఇక మమ్ముట్టి సినిమా నుంచి నయనతార తప్పుకోవడం వెనుక రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. రోల్ పరంగా తనకు నచ్చక వదులుకుందని చెబుతున్నారు. యష్ టాక్సిక్ మూవీ చేసేందుకే.. ఈ ప్రాజెక్ట్ నుంచి ఆమె తప్పుకుందని అంటున్నారు. మేకర్స్ తో వ్యక్తిగత విభేదాలు కూడా ఉన్నాయని ఆరోపిస్తున్నారు. మరి సమంత మాలీవుడ్ డెబ్యూతో ఎలాంటి హిట్

అప్పుడు హీరోయిన్ ఇప్పుడు అతిధిగానా?

కొంత కాలంగా నిత్యామీనన్ కెరీర నత్తనడకన సాగుతోన్న సంగతి తెలిసిందే. సినిమా ఛాన్సులు తగ్గడంతో టీవీషోలతో బిజీ అయింది. అయినా సినిమాలు వదల్లేదు. వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకుంటుంది. అయితే గత ఏడాది కేవలం ఒక్క సినిమాకే పరిమితమైంది. అది మలయాళంలో నటించిన చిత్రం. తమిళ్ , తెలుగులో ఒక్క సినిమా కూడా చేయలేదు. అయితే 2024 లో మాత్రం మళ్లీ యాక్టివ్ అయినట్లు కనిపిస్తుంది. అమ్మడు జయం రవి సరసన కోలీవుడ్ లో ఓ సినిమా చేస్తుంది. అలాగే %-%డియర్ ఎక్సెస్%-% అనే మరో సినిమాలో కూడా నటిస్తుంది. కానీ ఇంతవరకూ తెలుగు సినిమాకి మాత్రం సైన్ చేయలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ అప్ డేట్ అందుతోంది. యూత్ స్టార్ నితిన్ హీరోగా నటిస్తోన్న %-%తమ్ముడు%-% చిత్రం లో గెస్ట్ రోల్ కి సైన్ చేసిందని సమాచారం. ఇటీవలే దర్శకుడు వేణు శ్రీరామ్ ఆమెకి పాత్ర గురించి వివరించి ఒప్పించినట్లు లీకులందుతున్నాయి. , మరి ఇందులో నిజమెంతో తెలియాల్సి ఉంది. గతంలో నితిన్ తో అమ్మడు రెండు సినిమాల్లో హీరోయిన్ గా నటించిన సంగతి తెలిసిందే. తొలిసారి విక్రమ్ .కె కుమార్ తెరకెక్కించిన %-%ఇష్క్%-% తో జోడీ కట్టారు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. ఆ సినిమాతో ఈ జోడీకి రొమాంటిక్ పెయిర్ గా మంచి గుర్తింపు దక్కింది. ఆ క్రేజ్ తోనే మరోసారి %-%గుండెజారి గల్లంతయ్యిందే%-% సినిమాతో మళ్లీ తెరను పంచుకున్నారు. ఆ సినిమా కూడా మంచి విజయం సాధించింది. అప్పటి నుంచి హిట్ పెయిర్ గా మార్కెట్ లో ముద్ర పడిపోయింది. దీంతో ఇదే కలయికలో హ్యాట్రిక్ ప్లాన్ చేసే అవకాశాలున్నట్లు ప్రచారంలో ఉంది. కానీ నిత్య మీనన్ క్రేజ్ తగ్గడంతో అమ్మడికిప్పుడు ఆ ఛాన్స్ లేదు. నితిన్ కూడా సక్సెస్ కోసం ఎదురు చూస్తోన్న సమయం. సరైన హిట్ పడి చాలా కాలమవుతోంది. ఈ నేపథ్యంలో మళ్లీ ఛాన్స్ తీసుకోవడం కష్టమే. మరి %-%తమ్ముడు%-% లో నిత్య గెస్ట్ రోల్ ఎంత వరకూ నిజమో ఖారారు అవ్వాలి.

దేవర రిలీజ్ డేట్ ఫిక్స్



మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో ఈ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది.బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు.గురువారం చిత్ర యూనిట్ 'దేవర' మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. అందులో తొలి భాగం 'దేవర: పార్ట్ 1', సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలకానుంది. ఎంటైర్ ఇండియాలోని సినీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు.తాజా రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌తో 'దేవర' చిత్రంపై అంచనాలు మరింతగా పెరిగాయి. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్, కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని అభిమానులు,ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నవేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613